# బహుమతి

**A** అడల్ట్స్ ఓన్లీ కథ!

**ప్రతాప వెంకట సుబ్బారాయుడు**


రాజేష్ అన్యమనస్కంగా వుంటున్నాడు. దానికి కారణం అతనికి మ్యారేజ్ ఫిక్సవడం.

అలా అని అతనికి కాబోయే పెళ్ళాం అనాకారి కాదు. పైగా అద్భుత సౌందర్యరాశి. పెళ్ళిచూపుల్లో హర్షిణి అందం రెప్పవాల్చనివ్వలేదు. ...నికి పూర్తి యవ్వనంతో మిసమిసలాడుతూ ఆమె సౌందర్యాన్ని ద్విగుణీకృతం చేస్తున్న ఆమె అవయవ సంపద ఒక్కసారి చూసిన ఏ మగాణ్ణయినా మతి భ్రమింప జేయడం ఖాయం. ఆమెని చూశాక రాజేష్ మదిలో కలిగిన కలవరాన్ని కంట్రోల్ చేసుకోవడానికి చాలా అవస్థపడాల్సి వచ్చింది. ఆ ఉన్మాదావస్థలోనే అతను గ్రీన్ సిగ్నల్ ఇచ్చేయడం, సంబంధం ఖాయమవడం జరిగింది. ఆ తర్వాత నుండే అతను అన్యమనస్కంగా వుండసాగాడు.

రాజేష్ ముగ్గురన్నదమ్ముల్లో చివరివాడు. అన్నయ్యలిద్దరికీ ఎప్పుడో పెళ్ళిళ్ళయిపోయాయి. కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల వాళ్ళు సరిగ్గా చదువుకోక, చిన్న చిన్న ప్రైవేట్ ఉద్యోగాల్లో స్థిరపడిపోయారు. మూడుగదుల ఇంట్లో అందరూ కలిసే వుంటున్నారు. వాళ్ళిద్దరికీ రాజేష్ అంటే ప్రాణం. అతన్ని చదివించారు. మంచి ఉద్యోగస్తుణ్ణి చేశారు. ఇక ఇద్దరు వదినల గురించి చెప్పాలంటే... వాళ్ళని తల్లులంటేనే సముచితంగా వుంటుంది. అతన్ని తమ పెద్దకొడుకుగా చూసుకుంటారు. భర్తలు తీసుకొచ్చే అరకొర సంపాదనలతో గుట్టుగా సంసారాన్ని లాక్కొస్తున్నారు. మరి రాజేష్ మనసు మనసులో లేకపోవడానికి కారణమేమిటి?

ఏమిటంటే...

అన్నయ్యలిద్దరికీ పెళ్ళిళ్ళయినప్పటి నుండీ చూస్తున్నాడు. వాళ్ళ మధ్య ఏ సరసాలు చూడలేదు. బహుశా అందరూ కలిసి ఉమ్మడిగా వుండడం కారణం కావచ్చు. ఆ ఇంట్లో ఒకే బెడ్రూమ్ వుంది. దాన్నే ఎవరో ఒకళ్ళు వాడుకుంటూంటారు. గది లోపల ఏం జరుగుతుందో కానీ బయట మాత్రం పెద్దరికాలు భుజాన వేసుకుని తిరుగుతుంటారు.




పెళ్ళయిన కొత్తలో సరస శృంగారాలు లేకపోతే ఎలా? రాత్రంతా జరిగిన మదన యుద్ధంలో తనివితీరా పాల్గొని... వేకువ జామున నిదురలేచి పనికుపక్రమించబోతున్న భార్యని కొంగుపట్టుకుని ఒళ్ళోకి లాక్కోవడం ఎంత బావుంటుంది. వంటింట్లో పని చేసుకుంటూన్న భార్యని మెల్లగా సడి చేయకుండా వెళ్ళి అధాటున కౌగి

లించుకుంటే ఆ థ్రిల్లే వేరు.

పున్నమి వెన్నెల్లో ట్యాంక్‌బండ్ బెంచి మీద కూర్చుని బుద్ధుడిని చూపిస్తూ... అమాయకంగా ఆమె చూస్తున్నప్పుడు బుగ్గపై ముద్దుని ముద్రించినప్పుడు... ఎవరైనా చూశారేమోనని తత్తరప డుతూ.. చిరుకోపం ప్రదర్శిస్తూ జడని కొరడా చేసి ఝుళిపిస్తూ ముందుకు రావడం ఎంత హృద్యంగా వుంటుంది.

ఆఫీసుకి వెళ్ళేటప్పుడు ఫ్లయింగ్ కిస్‌లు... సాయంత్రం వచ్చేటప్పుడు మల్లెలపొట్లం తేవడం, వేడినీళ్ళ జల కాలు, సరదాల రాత్రులు, శృంగారాభి




కొత్తల్లోని ఆ మధురానుభూ తులు మదిలోంచి చెప్పుచెప్పుగా గుర్తొస్తూ... భార్యాభర్తల బంధాన్ని పటిష్టంగా వుంచుతాయి.

అయితే ఆ ఇంట్లో పెళ్ళిళ్ళు జరుగుతాయి. కానీ కోరికలు తీరవు. కేవలం యాంత్రికంగా రెండు శరీ రాల్ని కలుపుకుని కోరిక తీర్చుకో వాలి తప్ప రసాస్వాదన వుండదు. అందరిమధ్యలో వుండడంవల్ల ఏకాంతం కల్ల. పిల్లలున్న ఆ ఇంట్లో సరస సల్లాపాలు నిషిద్ధం.

అందుకే రాజేష్ అంతగా ఆలోచి స్తున్నాడు. అతను మంచి ఉద్యోగమే చేస్తున్నాడు. తన ఉన్నతికి కారణమ



లాషతో అనుక్షణ ఆనందానుభూ
తుల్ని సొంత వేసుకుంటూ,
మననం చే కుంటూ గడ
పడం, ళ్ళయిన కొత్తల్లోనే
సాధ్య ఆ తర్వాత బరు
వు బాధ్యతలు, పిల్లల
చద లు, జీవితం
ంత్రికమైపో
తుంది. కానీ
పెళ్ళయిన

యిన వాళ్ళని వదిలివెళ్ళడం స్వార్థం అనిపించుకుంటుందని ఆ ఆలోచన మానుకున్నాడు. కానీ రేపు పెళ్ళయ్యాక కోరికలకి కళ్ళాలు బిగించాల్సిందే. సరదాల్ని సమాధి చేసుకోవాల్సిందే.

అదే అతని విచారానికి కారణం.

రోజులు గడుస్తున్నాయి.

తమ్ముడు అన్యమనస్కంగా వుండడం అతని అన్నయ్యలు గ్రహించి కారణం అడిగారు. రాజేష్ చెప్పలేకపోయాడు.

ఆరోజు పెళ్ళి.

పందిరంతా హడావుడిగా వుంది. ఏదైనా కార్యం సంప్రదాయబద్ధంగా జర గడంలో ఆడంబరం కూడా అంతర్లీనమై వుంటుంది. అమ్మాయి తరపు వాళ్ళు కొద్దిగా వున్నవాళ్ళు కావడంతో పెళ్ళి కాస్త ఘనంగానే జరిపిస్తున్నారు.

పురోహితుడి మంత్రోచ్చారణ... బాజా భజంత్రీలు.. అందరి మాటలు కలగాపులగంగా విన్పిస్తూ వాతావరణం గమ్మత్తుగా వుంది.

హర్షిణి గౌరీపూజ చేసుకుని వచ్చేవరకు.. రాజేష్ పురోహితుడు చెప్పేది చేస్తూ శుభముహూర్తం కోసం ఎదురుచూస్తున్నాడు.

పెళ్ళి కూతురిని తీసుకురావడం కనిపించేసరికి రాజేష్‌లో అలజడి ప్రారం భమైంది. ఆమెని తీసుకొచ్చి ఎదురుగా కూర్చోబెట్టి మధ్యలో తెర పట్టుకోవ డంతో... ఒకర్ని ఒకరు చూసుకోవడానికి టెన్షన్ పడాలని కాబోలు ఈ సంప్రదాయం. సర్వాలంకార శోభితురాలైన హర్షిణిని చూడాలంటే ఆమాత్రం సస్పెన్స్ క్రియేట్ చెయ్యాల్సిందేలే అని మనసులో అనుకుని నవ్వుకున్నాడు.

వంగుని ఆమె మెడలో తాళి కడుతున్నప్పుడు అతని వేళ్ళు కదులుతూ గిలిగింతలు రేపుతూ ఆమె శరీరాన్ని స్వల్ప ప్రకంపనలకి గురిచేశాయి. ఒక్కో ఘట్టానికి ఒక్కో స్పర్శాసుఖం ఇరువురికీ అనుభవంలోకి వచ్చింది.

అక్షతల వర్షంలో వధూవరులు ఆలుమగలయ్యారు.

## ఫ్యాన్స్ బెడద!

**యుక్తాముఖికి అభిమానుల బెడద ఎక్కువైపోయిందని తెగ గోల చేస్తోంది. ఎక్కడికెళ్ళినా ఫ్యాన్స్ తమ అభిమానంతో ఉక్కిరిబిక్కిరి చేసేస్తు న్నారట. నిజానికి ఆమెకి అంత సీన్ లేదనే సంగతి మనకి తెలుసునని ఆమెకి తెలీదు కాబోలు!**

**-ప్రియ**

## హలో ఫ్రెండ్

**ఎం.గణేష్**
చదువు:బియస్సీ, హాబీలు:బాడ్మింటన్, అడ్రస్:ఎం.గణేష్, కేరాఫ్ వీరబ్రహ్మాచారి, ఇం.నెం:3-7-369, వరిలాలపల్లె, కరీంనగర్

**ఆర్.రామమూర్తి**
హాబీలు:క్రికెట్, అడ్రస్:ఆర్.రామమూర్తి, కేరాఫ్ శైలేష్‌రెడ్డి, గొడుగుమానిపల్లె, చిత్తూరు జిల్లా

**కె.ప్రభాకర్**
చదువు:బికాం, హాబీలు:కలం స్నేహం, అడ్రస్:కె.ప్రభాకర్, జెడ్పీ హైస్కూల్, నెలిపట్ల, బైరెడ్డిపల్లె, చిత్తూరు-517432

**ఎన్.రమేష్**
చదువు:బికాం, హాబీలు:మ్యూజిక్, అడ్రస్:ఎన్.రమేష్, కేరాఫ్ ఆర్టీసీ బస్టాండ్, పలమనేరు

**ఎస్.ఎన్.రాజు**
చదువు:ఇంటర్, వయసు:19సం.లు, హాబీలు:పుస్తక పఠనం, అడ్రస్:ఎస్.ఎన్.రాజు, కేరాఫ్ వెంకట్‌గౌడ్, న్యూ మార్కెట్ దగ్గర, మెదక్-502110

**బి.ముబారక్ బాషా**
చదువు:యస్‌యస్‌సీ, వయసు:30సం.లు, హాబీలు:ప్రకృతి ఆరాధన, అడ్రస్:బి.ముబారక్ బాషా, కేరాఫ్ ఎస్.వి.యం.యస్, పలమనేరు

**జి.సంతోష్‌కుమార్**
చదువు:యస్‌యస్‌సీ, హాబీలు:చెస్, అడ్రస్:జి.సంతోష్‌కుమార్, కేరాఫ్ కె.నందకుమార్, వీరభద్ర కిరాణాస్టోర్స్, రేగోడ్-502290

**కె.యాదగిరిగౌడ్**
అడ్రస్:కె.యాదగిరిగౌడ్, సన్నాఫ్ కృష్ణ, ఇం.నెం:4-65, తారానగర్, శేరిలింగంపల్లి, హైదరాబాద్-500019

**సి.మాధవరావు**
చదువు:ఐటిఐ, వయసు:30సం.లు, హాబీలు:కలం స్నేహం, అడ్రస్:సి.మాధవరావు, ఇం.నెం:ఎం.ఇ.యస్.క్వా-1173, ఎ.ఎఫ్.ఎ, హైదరాబాద్-43

**వెంకట్ రాంటెంకి**
చదువు:బియస్సీ, వయసు:23సం.లు, హాబీలు:కలం స్నేహం, అడ్రస్:వెంకట్ రాంటెంకి, సి-5, సి-వింగ్, సీతల్‌ఛాయ అపార్ట్‌మెంట్, సీతల్‌నగర్, మీరారోడ్, ముంబయ్-401107

**ఎస్.రషీద్**
చదువు:ఎం.ఏ, వయసు:22సం.లు, హాబీలు:సినిమాలు చూడడం, అడ్రస్:యస్.రషీద్, సన్నాఫ్ కాలేషా, నారాయణపురం, ఊరందూరు, శ్రీకాళహస్తి-517644

**ఎం.డి.రంజాన్**
వయసు:18సం.లు, హాబీలు:క్రికెట్, అడ్రస్:యం.డి.రంజాన్, బుగ్గారం, ధర్మపురి మండలం, కరీంనగర్

**హరికృష్ణ**
చదువు:ఎం.ఏ, వయసు:22సం.లు, హాబీలు:సినిమాలు చూడడం, అడ్రస్:హరికృష్ణ, తంగెళ్లపాలెం, భవానీశంకరాపురం పోస్ట్, శ్రీకాళహస్తి

**హేమచందు**
చదువు:బి.ఏ, వయసు:22సం.లు, హాబీలు:దైవచింతన, అడ్రస్:హేమచందు, పెద్ద కన్నలి, తొట్టంబేడు మండలం, చిత్తూరుజిల్లా

**ఎ.రవికుమార్**
చదువు:బి.ఏ, వయసు:22సం.లు, హాబీలు:ప్రకృతి ఆరాధన, అడ్రస్:ఎ.రవికుమార్, బహదూర్‌పేట, తొట్టంబేడు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, శ్రీకాళహస్తి

**జి.యస్.శ్రీధర్**
వయసు:25సం.లు, హాబీలు:క్రికెట్, అడ్రస్:జి.యస్.శ్రీధర్, కేరాఫ్ ఆర్య వైశ్య కళ్యాణ మంటపం, పూజారివారివీధి, విజయవాడ-520001

**సి.మెహర్‌కుమార్**
చదువు:బి.ఏ, వయసు:22సం.లు, హాబీలు:పుస్తక పఠనం, అడ్రస్:సి.మెహర్‌కుమార్, కేరాఫ్ దుర్గ క్లినికల్ ల్యాబ్, బాబు అగ్రహారం, శ్రీకాళహస్తి, చిత్తూరుజిల్లా-517644

**వి.హరికృష్ణ**
చదువు:బికాం, వయసు:22సం.లు, హాబీలు:కవితలు రాయడం, అడ్రస్:వి.హరికృష్ణ, సన్నాఫ్ సుధాకర్, ముత్యాలమ్మ గుడివీధి, శ్రీకాళహస్తి-517644

☆

చదివింపుల పర్వం మొదలయింది.
ఒక్కొక్కరు వచ్చి ఏవేవో చదివిస్తున్నారు.
రాజేష్ అన్నయ్యలిద్దరూ ఏం చదివిస్తారా? అని ఉత్సుకతతో ఎదురుచూస్తున్నాడు.
వాళ్ళిద్దరూ వచ్చి "తమ్ముడిని ఆశీర్వదిస్తూ అన్నయ్యలు ఆప్యాయంగా, ఆశీస్సులంగా ఇస్తున్న ప్రేమ కానుక" అని పురోహితుడి చేత చదివించి ఒక కవరు రాజేష్ చేతిలో పెట్టారు.
రాజేష్ అందులో ఏం వుందో చూడాలన్న ఆతృతతో వున్నాడు. పెళ్ళి తతంగం పూర్తవగానే గదిలోకెళ్ళి ఆ కవరు విప్పాడు. ముందుగా ఒక ఉత్తరం బయటికి వచ్చింది.
చిరంజీవి రాజేష్‌కి-
మీ అన్నయ్యలు ఆశీర్వదించి వ్రాయునది. నీ పెళ్ళికి ముందు నువ్వెందుకు కలవరపడి వుంటావో మేము గ్రహించాము. కొత్త పెళ్ళాంతో సరదాగా గడపలేకపోవడం తప్పుకాదు. అది మాతో చెప్పలేక నువ్వెంత బాధ పడ్డావో మాకు తెలుసు. నిజానికి పెళ్ళయిన కొత్తలో ఏ జంటయినా మధురానుభూతుల్ని ప్రోది చేసుకోవాలనుకుంటుంది. అయితే మధ్యతరగతి జీవితాలు అందుకు సహకరించవు. పరిస్థితులతో రాజీపడుతూ బ్రతకాల్సి వస్తుంది. బాధ్యతలు బ్రతుకుల్లో యాంత్రికత నింపుతాయి. మన చిన్నప్పుడే తండ్రి చనిపోవడంతో... మేమిద్దరం ఆయన బాధ్యత భుజం మీదకి ఎత్తుకోక తప్పింది కాదు. నిన్ను చదివించాం. ఇప్పుడో ఇంటివాణ్ని చేశాం. నీ సుఖం చూడవలసిన బాధ్యత మా ఇద్దరి మీదా వుంది. చదువుకున్నావు. మంచి ఉద్యోగముంది. మాతో పాటు బాధ్యతల్లో బందీ అవవలసిన అవసరం నీకు లేదు. నువ్వే విషయమైనా ఈ అన్నయ్యలతో నిస్సంకోచంగా చెప్పవచ్చు. నిన్ను అర్థం చేసుకునే వాళ్ళమేగానీ, అపార్థం చేసుకునే వాళ్ళం కాదు. ఉమ్మడి కుటుంబంలో కొత్త దంపతులకి స్వేచ్ఛ ఉండదు. అందుకే మేమో నిర్ణయానికి వచ్చాం. నీ పేరు మీద ఒక అపార్ట్‌మెంట్ తీసుకుని కొంత మొత్తం ముందుగా కట్టేశాం. నువ్వు నెల నెలా ఇన్‌స్టాల్‌మెంట్‌లు కడుతూ, సొంతింట్లో హాయిగా, సుఖంగా వుండండి. మేమిచ్చే ఈ బహుమతి మీకూ ఆనందాన్నిస్తుందని అనుకుంటున్నాము.
కొత్తదంపతులకి ఆశీర్వచనాలతో-
అన్నయ్యలు.
రాజేష్ కళ్ళు నీళ్ళతో మసకబారాయి. ఆ ఉత్తరాన్ని భార్యకిచ్చాడు. ఉత్తరం చదివిన ఆమె మనసు బరువెక్కింది. స్వార్థం విషంకక్కుతూ అభిమానాల్ని, ఆప్యాయతల్ని విచ్ఛిన్నం చేస్తున్న ఈ రోజుల్లో, ఆ సోదర ప్రేమని కళ్ళారా చూడాలనిపించింది. అదే విషయం భర్తకి చెప్పింది.
తలుపు తీసి బయటకి వెళ్ళి వాళ్ళిద్దరి పాదాలు స్పృశించారు ఆ దంపతులు.

☆